# కనకపు సింహాసనమున

రాజగృహాన్ని మగధరాజు పరిపాలించే కాలంలో బోధిసత్వుడు ఏనుగరూపంలో పుట్టాడు. ఐరావతాన్ని ధిక్కరించే సోయగముతో చెన్నుమీరే ఆ యేనుగని రాజు పట్టపు టేనుగగా చేశాడు.

ఒకనాడు వుత్సవసమయంలో ఆ యేనుగని అలంకరించి, రాజు పురవీథులలో ఊరేగడానికి బయలు దేరాడు. దారిపొడుగునా జన సమూహం గుంపులు గుంపులుగా చేరి "ఓహో! ఏమి ఠీవి, ఏమి అందం, నిజంగా మహేంద్రుని వాహనంగా ఉండవలసిన ఏనుగ!" అంటూ పరిపరివిధాల పొగడ సాగారు. ప్రజ లీ విధంగా ఏనుగని పొగడటం రాజుకి తనని ఎగతాళి చేసినట్లు వుంది—ఆ యేనుగని ఏ విధంగానైనా చంపించాలని బుద్ధి పుట్టింది. తక్షణం మావటివానిని పిలిచి "నువ్వు దీనిని బాగా తరిఫీదు చేశావా?" అని అడిగాడు.

"చిత్తం మహాప్రభూ!" అన్నాడు మావటీడు.

"నీ మాటలు నేను నమ్మను" అన్నాడు రాజు.

"కాదు మహాప్రభూ! ఈఏనుగ నా వద్ద బాగా తరిఫీదు పొందింది," అన్నాడు మావటివాడు.

"అలా అయితే ఈ యేనుగని ఆ కనపడే కొండపైకి ఎక్కించ గలవా?"

"చిత్తం, మహాప్రభూ."

"అయితే నన్ను క్రిందికి దిగనిచ్చి దానిని కొండమీదికి ఎక్కించు" అంటూ రాజు దూరంగా తప్పుకున్నాడు.

తక్షణం మావటివాడు ఆ ఏనుగని కొండపైకి ఎక్కించాడు.

తరువాత రాజు తన పరివారంతో కొండపైకి ఎక్కి "ఆ ఏనుగని కొండ అంచుకి పోనియ్" అన్నాడు.

మావటివాడు ఏనుగని కొండ అంచుదాకా పోనిచ్చాడు. తరువాత రాజు ఇలా అన్నాడు:

పి. ఎస్. గోపాల్

"నీ ఏనుగ అంత బాగా తరిఫీదు పొందినదైతే అది నిల్చునివున్న చోటే మూడుకాళ్ళమీద నిల్చునేలా చెయ్" అన్నాడు.

మావటివాడు తక్షణం ఏనుగని మూడుకాళ్ళమీద నిల్చునేలా చేశాడు.

"సరే! ఇప్పుడు దానిముందు కాళ్ళు రెండింటిమీదా నిల్చునేటట్లు చెయ్" అన్నాడు రాజు.

మావటి సంజ్ఞ చేయగానే అంత ఏనుగ తన మునికాళ్ళు రెండింటి మీదా నిల్చుంది.

"ఇప్పుడు ఒంటి కాలు మీద నిల్చునేలా చెయ్ చూద్దాం" అన్నాడు రాజు.

ఏనుగు ఒంటి కాలు మీద నిల్చుంది. రాజు ఆశ్చర్యానికి అవధి లేకపోయింది—తన కళ్ళని తనే నమ్మలేకపోయాడు.

"నీకు చేతనైతే దానిని గాలిలో నిల్చునేలా చెయ్!" అని అరిచాడు రాజు.

రాజు దుష్టబుద్ధి మావటీడు గ్రహించాడు — "భారతవర్షంలో ఈ ఏనుగకి ఈడువచ్చే ఏనుగు లేదు—అయినా రాజు ఈర్ష్యతో దీనిని చంపడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇంక ఇక్కడ ఒక్కక్షణం వుండకూడదు" అని ఆలోచించి "నాయనా, ఈ రాజు నిన్ను ఏవిధంగానైనా ఈ కొండమీద నుంచి పడవేసి చంపడానికి ప్రయత్నిస్తున్నాడు. ఈ దుష్టుడు నీ బోటి ఉత్తమునికి తగినవాడు కాదు! నీలో నే శక్తి వుంటే తక్షణం ఆకాశమార్గాన ఎగిరిపో! పుణ్యాలరాశి వారణాసికి—" అని రహస్యంగా చెవిలో చెప్పాడు మావటీడు.

మానవాతీతమైన శక్తులతో కూడిన ఆ ఏనుగ తక్షణం అంతరిక్షమార్గానికి ఎగిరిపోయింది — ఏనుగపై కూర్చున్న మావటీడు "రాజా, పూర్వజన్మసుకృతంవల్ల మానవాతీతమైన శక్తులని పొందిన ఈ ఏనుగ నీ బోటి మూర్ఖుడిదగ్గర వుండవలసింది కాదు! మహత్తరమైన ఈ ఏనుగనే కాదు; నీ సర్వస్వాన్నీ నీవు పోగొట్టుకుంటావు—

"కనకపు సింహాసనమున శున

కాన్ని కూరో్పెడితే దాని నీచపు బుద్ధి ఎక్కడికి పోతుంది?" అని చెప్పి మావటీడు ఏనుగుతో అదృశ్యమైపోయాడు.

అట, కాశీ రాజ్యంలో రాజ ప్రాసాదానికిపైన అంతరిక్షంలో ఆగిన ఏనుగను చూసి అందరు ఆశ్చర్యచకితులైనారు. తక్షణం కాశీరాజు బయటికివచ్చి "కరీంద్రా! నీ ఆగమనం, నా క్షేమానికే ఐతే ధన్యుణ్ణి! నీకు సుస్వాగతం!" అని చేతులు జోడించి పిలిచాడు.

తక్షణం ఆకాశంనుంచి ఏనుగ రూపంలో బోధిసత్వుడు క్రిందికి దిగాడు: మావటీడు ఏనుగపైనుండి దిగి రాజుకు మ్రొక్కాడు. కుశల ప్రశ్నల అనంతరం రాజగృహంలో జరిగిన కథ అంతా మావటీడు కాశీరాజుకు నివేదించాడు.

మీరు చాలామంచిపని చేశారు. మీరు ఇక్కడికి రావడంవల్ల నా జన్మ ధన్యమైనది," అని తన సంతోషాన్ని వెలిబుచ్చి, నగరాన్ని ఎన్నోవిధాల అలంకరించి, ఆ


నాణ్యమైన సిల్కు పంచెలు
మరియు అంగవస్త్రములు!

**అసలైన సిల్కు, మెత్తని నేత**

— అవి బిన్నీవారిచే
తయారుచేయబడినవి



వీనిలో పెండి లేక జిగురు లేదు
— ఉతికితే పల్చగా అవవు

ఈ అసలైన సిల్కు పంచెలు మరియు అంగవస్త్రముల నాణ్యము మరియు మెత్తని నేతలను పట్టుకుని చూడండి! అవి బిన్నీవారిచే తయారుచేయబడినవి మరియు ఈ కంపెనీ పేరు మంచి పేరు ఆశించే మేలు రకముని దొరకుతాయి.

వీనిని వివాహములలో కానుకలుగా యివ్వండి — లేక మీరు కట్టుకొనుటకే కొనుక్కోండి. వాటి ధరలలో అంతకన్న మంచివి మీరు కొనలేరు. మీ బిన్నీ డీలరు దగ్గర వానిని నేడే చూడండి.

బంగారు రంగులో వేయబడిన అద్భుతమైన అంచులను గమనించండి. అవి వెడల్పు తక్కువగా క్రొత్త డిజైనులో ఉన్నాయి

బెంగుళూరు వులెన్, కాటన్ & సిల్కు మిల్సు కంపెనీ లిమిటెడ్
ఏజెంట్సు, సెక్రటరీస్ అండ్ ట్రెజరర్సు:
బిన్నీ అండ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్




# 20

ఊరిలోకల్లా వృద్ధు అయిన నరోత్తమ దాస బాబాజీతో అపూకి చాలా రోజులనుంచి స్నేహం. పచ్చని శరీరం, మంచి వర్చస్సు. అతడూ-అదే-ఆ గంగూలీ గారి వీథిని ఓ పూరిపాకలో ఉంటూ ఉంటాడు. ఎప్పుడు చూసినా సంతోషంగానే ఉంటాడు. సందడి, గందరగోళాలంటే కిటవు అతడికి. అంచేత తరుచు ఒంటరిగానే ఉంటూ ఉంటాడు. సాయంత్రమప్పుడు మాత్రం ఎప్పుడైనా గంగూలీ గారి మంటపంలోకి వచ్చి కూచుంటూ ఉంటాడు. అపూ పసితనంనుంచి కూడా మారిమారు డప్పుడప్పుడు వాణ్ణి వెంటపెట్టుకుని బాబాజీ దగ్గరకు వెళ్లి కూచోటం అలవాటుగా ఉండేది. వాడికి బాబాజీతో అప్పటినుంచే స్నేహం. అపూ ఒక్కొక్కప్పుడు ఒక్కడూ వెళ్లి 'తాతా! ఉన్నావా?' అని పల్కరించేవాడు. వృద్ధుడు గబగబా లోపల్నుంచి తాటాకులచాప తీసుకువచ్చి వసారాలో వేసి, 'రా, నాయనా! రా, కూర్చో!' అనేవాడు.

ఎక్కడన్నా అంటే అపూకి తెగని బిడియం, నోటివెంట మాటేరాదు. కాని, సరళస్వభావుడైన ఈ వృద్ధునితో మాత్రం నిస్సంకోచంగా కలిసిపోతాడు. తన సావాసగాళ్లతో అరమరిక లేకుండా మాట్లాడినట్లే ఇతడితోనూ మనసిచ్చి మాట్లాడతాడు ఉల్లాసంగా. నరోత్తమ దాసుకి 'నా' అనే వాళ్లెవరూ లేరు. వాళ్లి వైష్ణవులమ్మాయే ఓ అమ్మాయి వచ్చి, ఇంట్లో పనులవీ చేసిపెట్టి పోతూ ఉంటుంది. సాయంత్రమప్పుడు చాలాసేపు అపూ వచ్చి

అనువాదం:

**మద్దిపట్ల సూరి**

కూర్చుని, అతడితో కబుర్లు చెబుతూనూ, అతడిచేత చెప్పించుకుని వింటూనూ ఉంటాడు. నరోత్తమదాసు వాళ్ల నాన్నకంటె పెద్దవాడని, అన్నదారాయ్‌కంటె కూడా పెద్దవాడని వాడికి తెలుసు. ఆ పెద్దతనం వల్లనో, మరి ఎంచేతో ఆ వృద్ధుడు తన యీడువాడే అన్నట్లనిపిస్తుంది వాడికి. ఇక్కడికి వచ్చేసరికి వాడి సిగ్గు, సంకోచం అన్నీ వాటంతటవే మాయమైపోతాయి. అపూ మాట్లాడుతూ మాట్లాడుతూ మధ్య మధ్య మనసారా నవ్వుతూంటాడు. పెద్దవాళ్లెక్కడ తనను 'వీడో పెద్ద ఆరిందాలా ఉన్నాడే' అని అంటారో అన్న భయంతో మరెక్కడయినా మాట్లాటానికి సంకోచించే సంగతులన్నీ ఇక్కడ మాట్లాడేస్తుంటాడు. "నువ్వు నా గౌరాంగుడివి నాయనా! విన్న చూస్తున్నప్పుడల్లా మా గౌరాంగుడు నీ వయస్సులో సరిగా నీలాగే ఇంత అందంగా, కళకళలాడుతూ, నిష్కల్మషుడుగా ఉండేవాడనిపిస్తుంది. ఆ కళ్లుకూడా నీ కళ్లలాగా నే భావపరిపూర్ణంగా—" అనటం మొదలెట్టేవాడు నరోత్తమదాస్.

ఆమాట అన్నందుకు యింకెక్కడైనా అయితే అపూ సిగ్గుపడేవాడు. ఇక్కడ మాత్రం వాడు నవ్వుతూ- "తాతా! అయితే మరి ఈసారి ఆ పుస్తకంలో బొమ్మ చూపించు నాకు" అనేవాడు.

వృద్ధుడు ఇంట్లోంచి '(ప్రేమభక్తిచంద్రిక' పట్టుకువచ్చేవాడు. అతడికి అతి ప్రియమైన పుస్తకం అది. ఒంటరిగా కూర్చుని చదువుకుంటూ చదువుకుంటూ తన్మయుడైపోతూ వుంటాడు. అందులో ఉన్న బొమ్మలు మొత్తం రెండే. అవి చూపించటం అయినాక, "నేను చచ్చిపోయేముందు ఈ పుస్తకం నీకే యిచ్చిపోతాను నాయనా! నీకిచ్చినందువల్ల ఈపుస్తకానికి అపచారం జరగదు" - అనేవాడు.

అతడి శిష్యుడొకడు అప్పుడప్పుడు 'పదాలు' రాసి వినిపించటానికి తీసుకొస్తూ ఉండేవాడు. వృద్ధుడు విసుగుతో-"పదాలు అల్లుతున్నావు, మంచిదే, కాని అవన్నీ నాకుమాత్రం వినిపించకు బాబూ! పదకర్తలంటే విద్యాపతి, చండీదాసు - వాళ్ళు వాళ్లివితప్ప ఇంకేపదాలూ నా చెవికెక్కవు. ఇవి తీసుకెళ్లి ఇంకెవరికైనా వినిపించు — అనేవాడు.

సహజ-సామాన్య-నిరాడంబర జీవిత విధానానికి భిన్నంగా ఇక్కడేదో స్వేచ్ఛా వాయువు వీస్తున్నట్లుండేది. అది అపూ మనస్సును ఇట్టె పట్టేసింది. అది ప్రకృతితోటి, పక్షులతోటి సాహచర్యంలాగా మనస్సుకెంతో ఆనందంగా ఉండేది. కనుకనే ఆ వృద్ధుని దగ్గరకు వచ్చి కూచునేందుకంత

## కనకపు సింహాసనమున

ఏనుగుని పట్టపుటేనుగుగా చేశాడు. తరువాత తన రాజ్యాన్ని మూడు భాగాలుగా విభజించి, ఒకభాగం బోధిసత్త్వునికి, ఒకభాగం మావటివానికి ఇచ్చి, మూడవభాగం తాను వుంచుకున్నాడు. బోధిసత్త్వుడు తన రాజ్యంలో అడుగుపెట్టిన నాటి నుంచీ, కాశీరాజు ధనధాన్యాలతో తులతూగుతూ కడపట భారత వర్షాన్ని ఏకచ్ఛత్రాధిపత్యముగా పరిపాలించాడు. ★